మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర  సంపుటి : 08  సంచిక : 238  మంగళవారం  10 - 03 - 2026  పేజీలు: 8  వెల: 4

## పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ




4లో..



### పశ్చిమాసియా పరిస్థితులపై

# భారత్ అప్రమత్తం

- రాజ్యసభలో విదేశాంగ మంత్రిప్రకటన
- ప్రధాని నిశితంగా పరిస్థితుల పరిశీలన
- ఇరాన్‌లో ఉన్న భారతీయుల భద్రతపై చర్యలు

మన గళం, న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ తెలిపారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు జరుపుతున్న దాడుల నేపథ్యంలో రాజ్యసభలో ఆయన ఈ

2 లో..

## పశ్చిమ ఆసియా సంక్షోభంపై పార్లమెంట్ వద్ద ప్రతిపక్షాల నిరసన




- కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఆందోళన
- భారతీయుల భద్రతపై కేంద్రాన్ని ప్రశ్నించిన ప్రతిపక్షం
- పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన కార్యక్రమం

మన గళం, న్యూఢిల్లీ : పశ్చిమ ఆసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష నేతలు నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలు పార్లమెంట్ భవనం మకర్ ద్వార్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సంద ర్భంగా పశ్చిమ ఆసియాలో జరుగుతున్న సంఘర్షణల వల్ల

2 లో..

### ప్రభుత్వాన్ని నిలదీసిన

# వైఎస్ షర్మిల



- ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్
- కల్తీ పాల ఘటనలో 11 మరణాలపై తీవ్ర విమర్శలు

మన గళం, రాజమండ్రి : రాజమండ్రిలో జరిగిన కల్తీ పాల ఘటనపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కృత్రిమ మేధస్సుపై చూపుతున్న శ్రద్ధలో కొంత భాగమైనా ప్రజారోగ్యంపై పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబును

2 లో..

# వైసీపీ పాలన చెత్తగా మారింది

- పట్టణాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా దెబ్బతింది
- కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వల గుర్తింపు
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతో సమస్యకు పరిష్కారం
- మంత్రి నారాయణ విమర్శలు



నెల్లూరు, 9 మార్చి, మన గళం, గత వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల పాలనను చెత్త పాలనగా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పారిశుద్ధ్యంపై సరైన దృష్టి పెట్టకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా భారీగా చెత్త పేరుకుపోయిందని

2 లో..

# రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

- నంద్యాల జిల్లాలో బహిరంగ సభలో సీఎం ప్రసంగం
- గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్నామని వ్యాఖ్య
- బ్లాక్ చైన్ సాంకేతికతతో కొత్త పాస్‌పుస్తకాలు






నంద్యాల, 9 మార్చి మన గళం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల జిల్లా కొత్త బురుజు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో జరిగిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను గత పాలకులు భ్రష్టు పట్టించారని ఆయన విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం పేరుతో రైతులు, పేదల భూములను లాక్కునే ప్రయత్నం జరిగిందని చంద్రబాబు ఆరోపించారు.

2 లో..

# సర్వేపల్లిలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ ప్రారంభం

- యువగళం స్ఫూర్తితో కార్యక్రమం ప్రారంభం
- మొదటి దశలో పొదలకూరులో 576 సైకిళ్లు పంపిణీ
- మొత్తం 1841 సైకిళ్లు అందించిన సంస్థ

నెల్లూరు, 9 మార్చి మన గళం, సర్వేపల్లి నియోజకవర్గంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థినుల చదువుకు ప్రోత్సాహం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. యువగళం కార్యక్రమం స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి

2 లో..



# కాకినాడ, పోలవరం జిల్లాల్లో పెద్దపులి సంచారం

- గ్రామాల్లో భయాందోళనలు
- పామాయిల్ తోటలో గేదె, దూడపై దాడి
- అటవీ ప్రాంతాలకు ఆనుకుని గ్రామాల్లో పులి జాడలు



2 లో..

## పశ్చిమాసియా పరిస్థితులపై
# భారత్ అప్రమత్తం

విషయంపై ప్రకటన చేశారు. ఏ సమస్యకైనా చర్చలు, సంప్రదింపుల ద్వారానే పరిష్కారం కనుగొనాలని భారత్ విశ్వసిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీ నిశితంగా పరిశీలిస్తున్నారని జయశంకర్ తెలిపారు. సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి ఆ ప్రాంతంలోని పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తున్నదని చెప్పారు. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇరాన్‌లో వేలాది మంది భారతీయులు ఉన్నారని, వారిలో కొందరు చదువు కోసం, మరికొందరు ఉద్యోగాల కోసం అక్కడ నివసిస్తున్నారని మంత్రి తెలిపారు. వారి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. భారతదేశ ఇంధన భద్రతకు పశ్చిమాసియా ప్రాంతం కీలకమని జయశంకర్ చెప్పారు. ఆ ప్రాంతం నుంచి భారత్‌కు చమురు, వాయువు సరఫరా చేసే అనేక సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం కాని పర్యటనల కోసం ఇరాన్‌కు వెళ్లవద్దని భారతీయులకు సూచనలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

## పశ్చిమ ఆసియా సంక్షోభంపై పార్లమెంట్ వద్ద ప్రతిపక్షాల నిరసన




భారతీయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. ఆ ప్రాంతంలో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో చమురు ధరల పెరుగుదల, అక్కడ నివసిస్తున్న భారతీయుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోందని నేతలు తెలిపారు. ఈ పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా విదేశాంగ విధానంలో ప్రభుత్వం చురుకైన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పశ్చిమ ఆసియా సంక్షోభంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని కూడా వారు కోరారు.

## ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ షర్మిల



ఆమె కోరారు. రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజమండ్రిలో కల్తీ పాలు తాగడం వల్ల 11 మంది మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని ఆమె తెలిపారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం వంటి పలు ఉత్పత్తుల్లో కల్తీ జరుగుతోందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వరలక్ష్మి డైరీ సంస్థ గత 11 సంవత్సరాలుగా లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఆరోపిస్తూ, ఇంతకాలం అధికారుల తనిఖీలు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. రాజమండ్రిలో ఫుడ్ సేఫ్టీ అధికారి ఒక్కరే ఉన్నారని, ఆమె కూడా అక్కడ అందుబాటులో ఉండరని పేర్కొన్నారు. పాలల్లో యూరియా, డిటర్జెంట్లు కలుపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు కాకుండా 25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను బలోపేతం చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

రాజకీయ కక్ష సాధింపుల కోసం మరియు అక్రమ ఆక్రమణలకు అవకాశం కల్పించేందుకు గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి రికార్డుల్లోని తప్పులను సరిచేస్తోందని తెలిపారు. గత పాలకులు పాస్‌పుస్తకాలపై, సర్వే రాళ్లపై తమ ఫోటోలు ముద్రించి రూ.750 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని సీఎం విమర్శించారు. ప్రస్తుతం రైతుల సమక్షంలోనే భూముల కొలతలు వేసి వారి ఆమోదంతో పారదర్శకంగా కొత్త పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ పుస్తకాలలో క్యూ ఆర్ కోడ్ మరియు బ్లాక్ చైన్ సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, దీంతో రికార్డులను ఎవరూ మార్పులు చేయలేరని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు తెలిపారు. పూర్వోదయ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్ల నిధులు అందిస్తోందని చెప్పారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందని, తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోదని హామీ ఇచ్చారు. తిరుపతి లడ్డూ వ్యవహారంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. శ్రీవారి పవిత్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనూ ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు.

# సర్వేపల్లిలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ ప్రారంభం

సహకరించి మొత్తం 1841 సైకిళ్లను అందించిన సంస్థ సీఈఓ జన్మేజయ మహాపాత్రతో కలిసి సోమిరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులు పాఠశాలకు సులభంగా వెళ్లేందుకు ఈ సైకిళ్లు ఉపయోగపడతాయని తెలిపారు.

మొదటి రోజు పొదలకూరు మండలంలో 576 సైకిళ్లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న బాలికలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో మెరుగైన ఫలితాలు సాధించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.



# వైసీపీ పాలన చెత్తగా మారింది

మండిపడ్డారు. పట్టణాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా పడకేయడం వల్లే నేడు చెత్త సమస్య పెద్ద సవాలుగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయినట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను తొలగించినట్లు వివరించారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు ప్రారంభించామని నారాయణ గుర్తుచేశారు. అందులో రెండు ప్లాంట్లు పూర్తయ్యాయని, కానీ జగన్ ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే చెత్త సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల పట్టణాల్లో చెత్త నిల్వలు అధికమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ విధానంలో అత్యాధునిక చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ మరియు తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# కాకినాడ, పోలవరం జిల్లాల్లో పెద్దపులి సంచారం

కాకినాడ, 9 మార్చి మనగళం : కాకినాడ, పోలవరం జిల్లాల్లో పెద్దపులి సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఏలేశ్వరం, అడ్డతీగల మండలాల పరిధిలోని అటవీ ప్రాంతాలు, గ్రామాల సమీపంలో పులి తిరుగుతుండటంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామాల పరిసరాల్లో పులి అడుగుజాడలు కనిపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం మర్రివీడు పంచాయతీ పరిధిలోని పరింతడక ప్రాంతంలో ఉన్న పామాయిల్ తోటలో పెద్దపులి గేదె, దూడపై దాడి చేసింది. సమాచారం అందుకున్న అటవీ అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు. తోటలో పులి అడుగుజాడలను గుర్తించి మర్రివీడుతో పాటు సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు పోలవరం జిల్లా అడ్డతీగల మండలం వీరభద్రపురం సమీపంలోనూ పులి జాడలు కనిపించాయి. జాతీయ రహదారి పక్కనే ఉన్న గొండోలు, కొనలోవ, గవరయ్యపేట, కొట్టంపాలెం గ్రామాల పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. హైవే దాటి అవతలి వైపు ఉన్న రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి వెళ్లే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పులి సంచారం వార్తలతో పలు గ్రామాల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దీంతో అటవీశాఖ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలను ముమ్మరం చేసింది. ప్రజలు రాత్రి సమయాల్లో అడవి వైపు వెళ్లొద్దని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలని అధికారులు సూచించారు. పులిని సురక్షితంగా బంధించి అడవిలో విడిచిపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయి.

# చంద్రమౌళీశ్వర భజన సమాజము, ప్రకాశం వారిచే భజన కార్యక్రమం

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (09.03.2026) శ్రీ చంద్రమౌళీశ్వర భజన సమాజము, ప్రకాశం వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతి, మూషిక వాహన, శ్రీశైలం శివమయం, నమశ్శివాయ, గంగా జటాధర, లింగాష్టకం, శ్రీశైలభ్రమరాంబికా మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైన వాటిని అంజనమ్మ, వరలక్ష్మి, వెంకటరత్నం, భారతి, సుబ్బారావు, శ్రీనివాసరావు, తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి డోలక్ సహకారాన్ని చెన్నుపల్లి కొండలు అందించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



మంగళవారం
10 - 03 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## కోడుమూరు పాత బస్టాండ్ లో గల మట్టి రోడ్డుపై తారు రోడ్డు వేయాలి వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్





మన గళం కోడుమూరు: కోడుమూరు టౌన్ లో పాత బస్టాండ్ దర్గా నుండి గూడూరు రోడ్డు వరకు ఉన్న మట్టి రోడ్డుపై తారు రోడ్డు వేయాలి వామపక్ష ప్రజాసంఘాల ఆందోళన కోడుమూరులో రోజు రోజుకు ట్రాఫిక్కు చాలా పెరుగుతున్నది రోడ్డు చిన్నగా ఉండటం వల్ల వారంలో నాలుగు రోజుల ప్రమాదాలు జరుగుతున్నాయి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతూ మరి కొంతమంది అవిటి వాళ్ళు అవుతున్నారు దీనికి కారణం రోడ్డు చిన్నగా ఉండటం వల్ల ఎందుకంటే బళ్లారి నుండి కర్నూలుకు విపరీతమైనటువంటి ట్రాఫిక్ పెరిగింది భారీ వాహనాలు ఎక్కువ శాతం తిరుగుతూ ఉంటాయి . దీని కారణంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజలు ప్రమాదాలు గురి కావడమే కాకుండా అనారోగ్యాలకు గురవుతున్నారు పెరిగిన ట్రాఫిక్ మధ్యలో ప్రజలకు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు గతంలో చాలాసార్లు ఆందోళనలు చేసిన ఫలితం రాలేదు ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డుపై టాప్ లేయర్ పేరున మరి రోడ్డు వేస్తామని అధికారులు రావడం జరిగింది అందుకువామ వాక్ష పార్టీలు ప్రజా సంఘాలు గ్రామాభివృద్ధి కమిటీ అందరుకలసి టాప్ లేయర్ పనులను అడ్డుకోవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులందరూ తాసిల్దార్ కు అలాగే మండల అభివృద్ధి అధికారి కు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది కనీసం పాత బస్టాండ్ దర్గా నుండి గూడూరు రోడ్డు వరకు ఉన్నటువంటి మట్టి రోడ్డుపై తారు రోడ్డు వేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుంది ప్రమాదాలు కూడా తగ్గిపోయే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఆలోచించి వెంటనే తారు రోడ్డు వేయాలని వాడు డిమాండ్ చేశారు పనులు నిలిపేయడం వల్ల ఆర్ అండ్ బి అధికారులు వచ్చారు వారితో కూడా కోడుమూరు సమస్యలపై కోడుమూరు ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు జరుగుతున్నటువంటి ప్రమాదాలపై వారికి తెలియజేయడం జరిగింది వారు కూడా పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం మండల కార్యదర్శిలు బి రాజు కే రాజు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ షాకీర్ అహ్మద్ వ్యవస్థాపకులు కే కృష్ణయ్య హుస్సేన్ అప్ప స్వామి టెలిఫోన్ రాముడు గారు సిపిఐ నాయకులు మద్దూరు చిన్న రాముడు ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి సిపిఎం నాయకులు జిపి వీరన్న గఫూర్మియా మహిళా సంఘం నాయకురాలు సులోచనమ్మ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## డోన్ నియోజకవర్గం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం...



మన గళండోన్ తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలున్నా రూ.15 వేలు ఇస్తున్నాం.స్త్రీ శక్తి ద్వారా ఇప్పటి వరకు మహిళలు ఉచితంగా 50 కోట్ల ప్రయాణాలు చేశారు. ప్రజల కోసమే ఈ ప్రభుత్వం అందుబాటులో ఉంటుంది.గత ప్రభుత్వంలో ఎక్కడచూసినా గుంతల రోడ్లే... నంద్యాల జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లపై గుంతలు లేకుండా చేశాం.పంచాయతీ రాజ్ రోడ్లలో గుంతలు లేకుండా చేస్తాం. రూ.4 వేల కోట్లు పంచాయతీ రోడ్లకు కేటాయిస్తున్నాం.రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. అనంతపురంను ఎయిరో స్పేస్ సిటీగా చేస్తాం.. గత ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పాం... రాసిపెట్టుకోండి... కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు. వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నాం. అవసరమైన సేవలు వాట్సాప్ ద్వారానే పొందొచ్చు. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలతో ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేశాం.మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం. పేదలను ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. అభివృద్ధి వైకుంఠ పాళి కాకూడదు.

## శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆలయ సందర్శన





మనగళం శ్రీశైలం : శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఈ రోజు (09.03.2026) ఆలయానికి విచ్చేసి శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించారు.ఈ ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతి వారికి సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ విభాగం అధికారులు సంప్రదాయబద్దంగా పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం వారు శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజాదికాలను నిర్వహించారు. తరువాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి గౌరవార్థం వేదగోష్ఠి నిర్వహించబడింది.తరువాత గురువందన కార్యక్రమం జరిపించబడింది. అనంతరం మహాస్వామివారు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా వారు సనాతన ధర్మం యొక్క విశిష్టత, శ్రీశైలక్షేత్ర మహిమా విశేషాలు, శివానందలహరి సౌందర్యలహరి స్తోత్రాల విశేషాలను వివరించారు. చివరగా మహాస్వామివారు భక్తులందరికీ ఆశీర్వచనాలను అందజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (09.03.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు సీఎంకు వినతి




మన గళండోన్ ముఖ్య మంత్రి కి డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రతిపాదనలు ఇచ్చారుఎన్నికల ముందు ఇచ్చిన హామీ డోన్ నియోజకవర్గన్ని కర్నూలు లో కలపాలని వినతి పట్టణం లోని రెండు రైల్వే గేట్ల దగ్గర ర్యాంపింగ్ ఏర్పాటు కొరకు మరియుచెక్ డ్యామ్ ల మర్మతులు కోసం నిధులు.ఇంటిగ్రెటెడ్ టర్మినాల్ మార్కెట్ కోసం 50 కోట్లు ప్రతిపదన .రింగ్ రోడ్డు కొరకు బాచిలర్ మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని మైనర్ ఇరిగేషన్ లో అన్ని కుంటలకు హంద్రీనీవా ద్వారా నీరు నిశీపెందుకు.....గత ప్రభుత్వం లో మంజూరు చేసిన పనులను పూర్తి చేయాలనీ... దానికి ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త బురుజు రైతులు, కార్యకర్తలు , నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 13 లక్షలతో భారీ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు శంకుస్థాపన



### దేవరాజు గట్టులో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు

మన గళం మార్కాపురం జిల్లా : మార్కాపురం జిల్లాలోని పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ (హర్ ఘర్ జల్) పథకం ద్వారా ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో 1290 కోట్ల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి సరఫరా ప్రాజెక్ట్‌లో భాగంగా గ్రామంలో 13 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇప్పటివరకు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న దేవరాజు గట్టు గ్రామ ప్రజలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల డెవలప్మెంట్ అధికారి, ఆర్డబ్ల్యూ టి ఈ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే దేవరాజు గట్టు గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, టిడిపి నెల్లూరు రూరల్ పరిశీలకులు గుమ్మ గంగరాజు,మాజీ మండల టిడిపి అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, ఏసీ సెల్ జిల్లా నాయకుడు జెడ్డా రవి, ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ నక్క శీను, చట్లమీట్ల సోసైటీ అధ్యక్షుడు వెన్న బోడీ రెడ్డి మండల సీనియర్ నాయకులు దొడ్డ భాస్కర రెడ్డి, చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, కందుల కాశిరెడ్డి, వెన్న వెంకట రెడ్డి, వెన్న వెంగల్ రెడ్డి, లింగాల అబ్రహం, తోకల ఎల్లయ్య యాదవ్ తదితర మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఏసీల ధరలకు రెక్కలు..

హైదరాబాద్, మార్చి 9, మనగళం : ఈసారి వేసవి ఎండలు ముందుగానే ముదురుతుండటంతో ఎయిర్ కండిషనర్లకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని తయారీ కంపెనీలు ఏసీల ధరలను పెంచాయి. వేసవి సీజన్‌కు ముందే ధరలు పెరగడం వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తోంది. ముడిసరుకులైన రాగి, అల్యూమినియం ధరలు పెరగడం వల్ల తయారీ ఖర్చులు గణనీయంగా పెరిగాయని కంపెనీలు చెబుతున్నాయి. అదనంగా విదేశాల నుంచి దిగుమతి చేసే విడిభాగాల ఖర్చు పెరగడం, రూపాయి విలువ తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడి ఖర్చులు పెరిగినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## ఫాలధార పంచధార వద్ద విగ్రహ ప్రతిష్ఠ



మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 08.03.2026) ఉదయం గం. 11.00ల నుంచి దేవస్థానం పరివార దేవాలయమైన ఫాలధార పంచధార వద్ద శ్రీ శారదాంబా సహిత జగద్గురు ఆదిశంకరాచార్యుల నూతన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం జరిపించబడింది. జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామివారు, దక్షిణామ్నాయ శృంగేరి శారదాపీఠం వారి కరకమలములచే ఈ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహింపబడింది. ముందుగా ఈ ఉదయం గం. 8.00లకు ముందుగా ఫాలధార – పంచధార వద్ద ఏర్పాటు చేసిన యాగశాలలో అధివాసహోమాలు, నూతన విగ్రహాలకు నేత్రోన్మీలనము అనంతరం పూర్ణాహుతి జరిపించబడ్డాయి. తరువాత ఉదయం. గం. 11.00ల నుంచి 12. 30 వరకు ఫాలధార పంచధారలోని నూతన ఆలయం నందు విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం జరిపించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువురు అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామివారు అనుగ్రహభాషణం చేశారు. వారు ప్రసంగిస్తూ శ్రీశైల మహాక్షేత్రం పరమపవిత్రమైన క్షేత్రమన్నారు. ఆదిశంకరభగత్పాదులవారు ఇక్కడి ఫాలధార పంచధార వద్ద తపస్సును ఆచరించి శ్రీస్వామిఅమ్మవార్లను సేవించారన్నారు. అదేవిధంగా శివానందలహరి స్తోత్రాన్ని ఫాలధార పంచధార వద్దనే రచించారన్నారు. ఇంకా తమ అనుగ్రహభాషణంలో శ్రీశైలక్షేత్ర మహిమావిశేషాలు, దక్షిణామూర్తితత్త్వం, అద్వైతతత్త్వం, శివానందలహరి స్తోత్ర గొప్పతనం మొదలైన అంశాలను వివరించారు. కాగా మూడు రోజులపాటు నిర్వహింపబడిన ఈ ప్రతిష్ఠా కార్యక్రమం మార్చి 6వ తేదీన ప్రారంభించబడింది. మొదటిరోజున మార్చి 6వ తేదీన యాగశాల ప్రవేశం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, మండపారాధన, చతుర్వేదపారాయణలు, నూతన విగ్రహాలకు జలాధివారం క్షీరాధివాసం, అధివాసహోమాలు జరిపించబడ్డాయి. రెండవ రోజైన మార్చి 7వ తేదీన నూతన విగ్రహాలకు ధాన్యాధివాసం, పుష్పాధివాసం, శయాధివాసం, అధివాసహోమాలు జరిపించబడ్డాయి.

## కాపునాడు మహిళా సెక్రటరీ మర్రి ఝాన్సీ పుట్టినరోజు వేడుకలు..





మన గళం : మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలో కాపునాడు మహిళా సెక్రటరీ మర్రి ఝాన్సీ పుట్టినరోజు వేడుకలను మార్కాపురం జిల్లా కాపునాడు మహిళ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాపునాడు మహిళలు ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి ఝాన్సీ నీ కాపునాడు మహిళ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు . అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా సిద్ధం కృష్ణవేణి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత కష్టపడి మార్కాపురం జిల్లా మహిళ కాపునాడు అభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునాడు మహిళ లు,తదితరులు పాల్గొన్నారు

## బళ్లారి జిల్లా పదగ్రహ సమారంభ 2026

- బళ్లారి జిల్లా జర్నలిస్ట్ అధ్యక్షులుగా ఎర్రగుడి రమేష్.
- ముఖ్య అధితులుగా ఆలూరు ఏపీడబ్ల్యూజే నాయకులు.




(ఆలూరు మనగళం): కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ ఏం. జానకి మోహన్ ఆధ్వర్యంలో బళ్లారి జిల్లా జర్నలిస్ట్ అధ్యక్షులుగా ఎర్రగుడి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వారి ఆహ్వానం మేరకు బళ్లారి జిల్లా కేంద్రంలో ఆలూరు ఏపీడబ్ల్యూజే మండల కమిటీ సభ్యులు ఆలూరు మండల అధ్యక్షులు వాల్మీకి గోపాల్ నాయుడు మరియు మండల ఉపాధ్యక్షులు గుత్తి నాగరాజు, ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి సాక్షి చంద్రబాబు, మరియు ఏపీయూడబ్ల్యూజే ఆలూరు మండల కార్యవర్గ సభ్యులు బి.ఆర్.కె రంగస్వామి, విశాలాంధ్ర చిన్న, కందనవోలు రామ మోహన్, దేశపోరాటం నారాయణ స్వామి, ప్రతినిత్యం ఎర్రిస్వామి, మనగళం వీర వీరేష్, కాకి వీరేష్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ అవకాశం కల్పించిన కర్ణాటక స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే కార్యక్రమంలో పాల్గొన్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అని కొనియాడారు.




## పెద్దారవీడు మండలంలో విషాదం

- టీడీపీ మండల సీనియర్ నాయకుడు..






మన గళం : ఆకుమల్ల పెద్ద యోగి రెడ్డి కన్నుమూత, నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు టిడిపి మండల సీనియర్ నాయకుడు ఆకుమల్ల పెద్ద యోగి రెడ్డి సోమవారం అనారోగ్య కారణాలతో మరణించడం గ్రామం లో విషాదాన్ని నింపింది. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే ప్రాంత ప్రజలు, గ్రామ పెద్దలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కే.పీ కొండారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.యోగి రెడ్డి గ్రామ అభివృద్ధి సేవలను గుర్తుచేసుకుంటు వారి కుమారుడు సర్పంచ్ శ్రీనివాసరెడ్డిను, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ ప్రజలు, బంధువులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





ముంబై, మార్చి 9, మన గళం :సోమవారం భారత స్టాక్ మార్కెట్లలో తీవ్ర ఒడిదుడుకులు కనిపించాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ భయాల ప్రభావంతో దేశీయ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఒక్కరోజులోనే ఇన్వెస్టర్ల సంపద సుమారు రూ.10 లక్షల కోట్ల వరకు ఆవిరైపోయినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1,352 పాయింట్లు పతనమై 73,878 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 422 పాయింట్లు కోల్పోయి 22,400 స్థాయికి పడిపోయింది. మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ భారీ పతనంతో మదుపర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పతనంలో బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ రంగానికి చెందిన షేర్లు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు విలువ 4 శాతానికి పైగా పడిపోయింది. ప్రైవేట్ రంగంలోని ఐసీఐసీఐ బ్యాంక్ మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు కూడా 2 నుంచి 3 శాతం వరకు నష్టపోయాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉండటంతో ఇన్వెస్టర్లు జాగ్రత్త వైఖరి అవలంబిస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. వడ్డీ రేట్లపై అనిశ్చితి కూడా పెట్టుబడిదారుల ఆందోళనకు కారణమైంది. ఇక అంతర్జాతీయ పరిస్థితులు కూడా మార్కెట్ పతనానికి ప్రధాన కారణమయ్యాయి. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 105 డాలర్లకు పైగా పెరగడం భారత్ వంటి దిగుమతి ఆధారిత దేశాలకు ప్రతికూల ప్రభావం చూపుతోంది. చమురు ధరల పెరుగుదలతో రూపాయి విలువ కూడా డాలర్‌తో పోలిస్తే సుమారు 92.20 వద్ద బలహీనపడింది. విదేశీ పెట్టుబడిదారులు వరుసగా అమ్మకాలు చేపట్టడంతో మార్కెట్ త్వరగా కోలుకునే పరిస్థితి కనిపించడం లేదని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ

- గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు






నందవరం మార్చి 9 మనగగళం న్యూస్ : నందవరం మండలంలోని రాయచోటి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌బుక్ పంపిణీ గ్రామ సభలో గౌరవ ఎమ్మెల్యే డా. బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు గ్రామంలోని వ్యవసాయ భూములను సందర్శించి రైతులతో కలిసి భూమి సర్వే మరియు సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, వీఆర్‌ఓ మరియు ఎంఆర్‌ఓలతో మాట్లాడి భూ వివరాలపై సమీక్షించారు. తదుపరి రైతులకు ప్రభుత్వం లో గోతో ముద్రించబడిన పట్టాదారు పాస్‌బుక్స్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు భూ హక్కుల పరిరక్షణలో పట్టాదారు పాస్‌బుక్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం గ్రామంలో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి కొత్త డ్రైనేజ్ వ్యవస్థలు, రోడ్ల నిర్మాణంపై అధికారులకు సూచనలు చేశారు. తరువాత గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, ఎంఆర్‌ఓ, ఈఓఆర్‌డీ, రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## న్యాయ వ్యవస్థలో మహిళల ప్రతిభకు గౌరవం



మన గళం డెస్క్ : ప్రపంచవ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మార్చి 10న అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. సమాజంలో న్యాయం నిలబెట్టడంలో న్యాయమూర్తుల పాత్ర ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. అదే విధంగా మహిళా న్యాయమూర్తులు కూడా తమ ప్రతిభ, నిబద్ధతతో న్యాయ వ్యవస్థను బలపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో మహిళలు న్యాయ రంగంలో అందిస్తున్న సేవలను గౌరవించడం, మరింత మంది మహిళలు ఈ రంగంలోకి రావాలని ప్రోత్సహించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో లింగ సమానత్వాన్ని సాధించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక దినాన్ని నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి సాధారణ సభ అధికారికంగా ప్రకటించింది. న్యాయ రంగంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని, మహిళలు కూడా ఉన్నత స్థానాల్లో పనిచేసే అవకాశాలు పొందాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. చాలా దేశాలలో ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో మహిళల సంఖ్య తక్కువగానే ఉంది. న్యాయస్థానాల్లో ఉన్నత స్థానాల్లో మహిళలు తక్కువగా ఉండటం గమనార్హం. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన పెంచడం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా న్యాయ వ్యవస్థ మరింత సమగ్రంగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు. భారతదేశంలో కూడా మహిళలు న్యాయ రంగంలో విశేషమైన సేవలు అందిస్తున్నారు. జిల్లా కోర్టుల నుంచి ఉన్నత న్యాయస్థానాల వరకు మహిళా న్యాయమూర్తులు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. గత కొన్నేళ్లలో మహిళల ప్రాతినిధ్యం కొంతవరకు పెరిగినా, ఇంకా ఎక్కువ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. మహిళలు న్యాయరంగంలో ముందుకు రావడం వల్ల సమాజంలో న్యాయం మరింత బలపడుతుంది. మహిళలు ఎదుర్కొనే సమస్యలను లోతుగా అర్థం చేసుకునే సామర్థ్యం మహిళా న్యాయమూర్తుల్లో ఎక్కువగా ఉంటుందని కూడా కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. న్యాయరంగంలో మహిళల పాత్రపై సదస్సులు, చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో ఆసక్తిని పెంచుతున్నారు. న్యాయ విద్యను అభ్యసిస్తున్న యువతులు ఈ రంగంలోకి రావాలని ప్రోత్సహిస్తున్నారు. న్యాయ వ్యవస్థలో మహిళల సంఖ్య పెరిగితే సమాజంలో సమానత్వం మరింత బలపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇప్పటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. విజ్ఞానం, సాంకేతికత, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు. అదే విధంగా న్యాయ రంగంలో కూడా మహిళలు తమ ప్రతిభను చాటుతూ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. మహిళలు న్యాయ వ్యవస్థలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం ద్వారా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వారి కృషి వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం మహిళల ప్రతిభను గుర్తించడమే కాకుండా సమానత్వానికి మార్గం చూపించే రోజు అని చెప్పవచ్చు. న్యాయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో న్యాయం మరింత బలపడుతుంది. ఈ దినోత్సవం మహిళలు న్యాయరంగంలో ముందుకు రావాలని ప్రోత్సహిస్తూ, సమానత్వం సాధనకు ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తోంది. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2021లో అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ దేశాలలో న్యాయ వ్యవస్థలో మహిళల సంఖ్యను పెంచడం, సమానత్వాన్ని సాధించడం కోసం అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. చాలా దేశాల్లో ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో మహిళలు కూడా న్యాయ రంగంలో ముందుకు రావాలని ప్రోత్సహించడం ముఖ్యంగా భావిస్తున్నారు.

భారతదేశంలో కూడా మహిళా న్యాయమూర్తులు అనేక స్థాయిల్లో సేవలందిస్తున్నారు. జిల్లా కోర్టుల నుండి ఉన్నత న్యాయస్థానాల వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారు. న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం పెరగడం వల్ల సమాజంలో సమానత్వం, న్యాయం మరింత బలపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకుని సరైన తీర్పులు ఇవ్వడంలో మహిళా న్యాయమూర్తుల పాత్ర ముఖ్యమని చెబుతున్నారు.

అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సదస్సులు, చర్చలు, అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళలు న్యాయ రంగంలో మరింతగా ముందుకు రావాలని పిలుపునిస్తున్నారు. న్యాయ వ్యవస్థలో లింగ సమానత్వం సాధించడం ద్వారా సమాజంలో న్యాయం మరింత బలపడుతుందని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

# ఉగాది ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



మనగళం శ్రీశైలం : దర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి అన్ని విభాగాలు సమన్వయంతో విధులునిర్వర్తించాలి క్యూకాంప్లెక్సు, క్యూలైన్లలో నిరంతరం మంచినీరు, అల్పాహారం అందజేయాలి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలి కార్యనిర్వహణాధికారి : శ్రీ యం. శ్రీనివాసరావు మార్చి 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాల సందర్భంగా భక్తులు ముందస్తుగానే క్షేత్రాన్నికి విచ్చేస్తున్నారని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. భక్తులరద్దీని అనుసరించి దర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కార్యనిర్వహణాధికారి సూచించారు. ముఖ్యంగా భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనుకాకుండా ప్రశాంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా దర్శనం ఏర్పాట్లు ఉండాలన్నారు. ఉగాది మహోత్సవాల ఏర్పాట్లను ఈ రోజు (09.03.2026) కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు. దేవస్థానం కార్యాలయ భవనములోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది మహోత్సవాలలో భక్తులందరికీ గతంలో వలనే శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థమైన ఉత్సవాలకు ముందస్తుగా 10 రోజులపాటు విడతల వారిగా స్పర్శదర్శనం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ నెల 6 నుంచి స్పర్శదర్శనం కల్పించబడుతోందన్నారు. 15వ తేదీ వరకు రోజుకు నాలుగు విడతలుగా స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్సు విభాగం, ఆలయ విభాగం పరస్పర సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా విడతలవారిగా స్పర్శదర్శనం, అలంకారదర్శనాన్ని కల్పించాలన్నారు. క్యూకాంప్లెక్సు, క్యూలైన్లలో వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందిస్తుండాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. క్యూకాంప్లెక్సులోని ఫ్యాన్లు, కూలర్లు సజావుగా పనిచేసేవిధంగా తగు పర్యవేక్షణ చేస్తుండాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. సిబ్బంది అందరు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తిస్తుండాలన్నారు. ఇప్పటికే కార్యాలయ సిబ్బందికి అదనపు విధులను కేటాయించడం జరిగిందని, తదనుగుణంగా అధికారులు, సిబ్బంది అందరు కూడా సమయపాలనతో ప్రత్యేక విధులను నిర్వర్తిస్తుండాలన్నారు. క్యూలైన్ల నిర్వహణలో పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని ముఖ్యభద్రతాఅధికారిని ఆదేశించారు. ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి రావడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే పాదయాత్ర భక్తులు శ్రీశైలక్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో కాలిబాట ఏర్పాట్లను పర్యవేక్షిస్తుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాలిబాటలో భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా ఎటువంటి అంతరాయం లేకుండా నీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టాలని నీటిసరఫరా విభాగాన్ని ఆదేశించారు. కాలిబాట మార్గంలోని నాగలూటి, పెచ్చెర్వు, కైలాసద్వారం మొదలైన చోట్ల మరియు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలలో క్షేత్రపరిధిలో కూడా పలుచోట్ల భక్తులు అన్నదానం చేస్తుంటారని, అన్నదాన బృందాలన్నింటికి దేవస్థానం తరుపున ఆయా ఏర్పాట్లను చేయాలని ఇంజనీరింగ్ మరియు అన్నప్రసాద వితరణ విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా అన్నదాన ప్రాంతాలలో పైప్ పెండాల్స్, లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆలయంలో స్వచ్ఛంద సేవలను అందించే సేవకుల స్వచ్ఛందసేవలను తగు సమన్వయంతో వినియోగించుకోవాలన్నారు.




# స్వేచ్ఛ కోసం టిబెట్ ప్రజల చారిత్రక పోరాటం

**- చైనా పాలనకు వ్యతిరేకంగా భారీ ప్రజా ఉద్యమం - ప్రపంచవ్యాప్తంగా టిబెట్ ప్రజల ఐక్యతకు ప్రతీక**

మన గళం డెస్క్ : టిబెట్ ప్రజలు తమ స్వేచ్ఛ, స్వయం పాలన కోసం చేసిన చారిత్రక పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 10న టిబెట్ తిరుగుబాటు దినాన్ని నిర్వహిస్తున్నారు. టిబెట్ చరిత్రలో ఈ రోజు ఒక కీలక మలుపుగా నిలిచింది. తమ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి టిబెట్ ప్రజలు చేసిన పోరాటాన్ని ఈ రోజు ప్రపంచానికి గుర్తుచేస్తుంది. ఈ దినాన్ని టిబెట్ ప్రజలు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మానవ హక్కుల సంస్థలు కూడా గుర్తిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి. 1959లో టిబెట్ రాజధాని లాసాలో పెద్ద ఎత్తున ప్రజా తిరుగుబాటు జరిగింది. ఆ సమయంలో చైనా పాలనపై అసంతృప్తి వ్యక్తం చేసిన వేలాది మంది టిబెట్ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టారు. తమ భూమిపై స్వయం పాలన కొనసాగాలని, తమ సంస్కృతికి గౌరవం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలు త్వరగా పెద్ద ఉద్యమంగా మారాయి. అయితే చైనా సైన్యం ఈ ఉద్యమాన్ని అణిచివేసేందుకు కఠిన చర్యలు తీసుకుంది. ఈ సంఘటనలు టిబెట్ చరిత్రలో అత్యంత ఉద్రిక్త పరిస్థితులను సృష్టించాయి. ఈ తిరుగుబాటు తరువాత టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన భారతదేశానికి చేరుకొని ఆశ్రయం పొందారు. అప్పటి నుంచి టిబెట్ ప్రజల ఒక పెద్ద వర్గం విదేశాల్లో నివసిస్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తోంది. భారతదేశంలో కూడా టిబెట్ శరణార్థులు అనేక ప్రాంతాలలో నివసిస్తూ తమ జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. వారు తమ మాతృభూమి పట్ల ప్రేమను, స్వేచ్ఛపై ఉన్న ఆశలను ఎప్పటికీ మర్చిపోలేదని చెబుతున్నారు.

టిబెట్ సమస్య అంతర్జాతీయ స్థాయిలో కూడా అనేక సంవత్సరాలుగా చర్చనీయాంశంగా కొనసాగుతోంది. టిబెట్ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అనేక మానవ హక్కుల సంస్థలు టిబెట్ ప్రజల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తుంటాయి. టిబెట్ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి శాంతియుత మార్గాల్లో సమస్యకు పరిష్కారం కనుగొనాలని పిలుపునిస్తున్నారు. టిబెట్ తిరుగుబాటు దినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. శాంతి ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ టిబెట్ ప్రజల పోరాటాన్ని గుర్తుచేస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రపంచానికి టిబెట్ చరిత్రను పరిచయం చేస్తూ వారి సమస్యలపై అవగాహన



పెంచుతున్నారు. టిబెట్ ప్రజలు తమ ఐక్యతను ప్రదర్శిస్తూ స్వేచ్ఛపై ఉన్న తమ ఆశలను వ్యక్తం చేస్తారు. ఈ దినం టిబెట్ ప్రజల ధైర్యం, సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది. తమ స్వాతంత్ర్యం, సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకోవాలనే సంకల్పం వారికి ఎంతో బలంగా ఉందని ఈ రోజు గుర్తుచేస్తుంది. టిబెట్ తిరుగుబాటు దినం కేవలం ఒక చారిత్రక సంఘటనను గుర్తు చేసే రోజు మాత్రమే కాదు, స్వేచ్ఛ కోసం ప్రజలు చేసిన పోరాటానికి ప్రతీకగా నిలిచే రోజు కూడా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టిబెట్ ప్రజలు ఈ రోజును తమ ఐక్యత, ఆశయాలకు ప్రతీకగా జరుపుకుంటూ భవిష్యత్తుపై ఆశను వ్యక్తం చేస్తున్నారు.

# వేసవిలో దాహం తీర్చే సహజ పానీయం





మన గళం, ఆరోగ్యం : వేసవి కాలంలో ప్రాచుర్యం పొందిన పానీయం వేసవి కాలంలో దాహం తీర్చేందుకు పుచ్చకాయ జ్యూస్ ఎక్కువగా వినియోగించే సహజ పానీయంగా గుర్తింపు పొందింది. మార్కెట్లలో పుచ్చకాయలు విస్తృతంగా లభించే సమయంలో చాలామంది ఈ జ్యూస్‌ను ఇళ్లలో తయారుచేసుకుని తాగుతున్నారని గృహిణులు చెబుతున్నారు. తీపి రుచితో పాటు శరీరానికి చల్లదనం అందించే పానీయంగా ఇది ప్రసిద్ధి చెందిందని పేర్కొంటున్నారు. శరీరానికి చల్లదనం పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీరానికి తక్షణ చల్లదనం కలుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎండలో అలసటగా అనిపించినప్పుడు పుచ్చకాయ జ్యూస్ తాగడం ఉపశమనంగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దాహాన్ని త్వరగా తీర్చడంలో ఇది సహాయపడుతుందని సూచిస్తున్నారు. పోషక గుణాలు

పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో శరీరానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. తక్కువ కేలరీలు ఉండటంతో బరువు నియంత్రణలో ఉన్నవారికి కూడా ఇది అనుకూలమని పేర్కొంటున్నారు. శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడటంలో పుచ్చకాయ జ్యూస్ సహాయపడుతుందని సూచిస్తున్నారు. తాజాగా తీసుకోవడం మంచిది. పుచ్చకాయ జ్యూస్‌ను తాజాగా తయారుచేసి వెంటనే తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువసేపు నిల్వ ఉంచితే రుచి, గుణాలు తగ్గే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. శుభ్రంగా కడిగిన పండుతో తయారుచేసిన జ్యూస్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వేసవి వేడిలో శరీరానికి చల్లదనం, శక్తి అందించే సహజ పానీయంగా పుచ్చకాయ జ్యూస్ కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## ఆరోగ్యంపై ప్రభావం, జాగ్రత్తలు అవసరం

మన గళం డెస్క్ : వేసవిలో బీరు వినియోగం పెరుగుతుంది ఎండకాలం ప్రారంభమైన వెంటనే చాలా మంది చల్లదనం కోసం బీర్లు ఎక్కువగా తాగడం పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందాలని భావించి చాలామంది బీరును ఎంచుకుంటారని పేర్కొంటున్నారు. అయితే బీరు తాగడం తాత్కాలికంగా చల్లదనం ఇచ్చినా అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరమవుతుందని హెచ్చరిస్తున్నారు. శరీరంపై ప్రతికూల ప్రభావం బీరులో మద్యం ఉండటంతో అధికంగా తాగితే కాలేయం, గుండె ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో నీటి శాతం తగ్గి అలసట, తలనొప్పి, దాహం వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చని పేర్కొంటున్నారు. దీర్ఘకాలంలో అధిక మద్యం వినియోగం అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండకాలంలో ప్రమాదం మరింత ఎక్కువ వేసవి వేడిలో శరీరం ఇప్పటికే నీరు కోల్పోతుండటంతో మద్యం తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ సమస్యలు పెరగవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఎండలో ఎక్కువసేపు ఉండి వెంటనే మద్యం తాగడం శరీరానికి మరింత ఒత్తిడిని కలిగించవచ్చని పేర్కొంటున్నారు. పరిమితి, జాగ్రత్తలు అవసరం మద్యం వినియోగం పూర్తిగా నివారించడం ఆరోగ్యానికి ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. తీసుకోవాల్సి వస్తే పరిమితంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. వేసవిలో నీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీరు వంటి సహజ పానీయాలు తాగడం మంచిదని పేర్కొంటున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మద్యం అలవాట్లపై నియంత్రణ అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆవు పాలు పోషకాహారానికి సహజ వనరు



మన గళం, ఆరోగ్యం : రోజువారీ ఆహారంలో ముఖ్యమైన పానీయం ఆవు పాలు చాలా ఇళ్లలో రోజువారీ ఆహారంలో భాగంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు చాలామంది పాలును తీసుకుంటారని పేర్కొంటున్నారు. టీ, కాఫీ, పెరుగు, పాలు పదార్థాల తయారీలో కూడా ఆవు పాలు విస్తృతంగా వినియోగిస్తున్నారని చెబుతున్నారు. పోషక విలువలు సమృద్ధిగా ఆవు పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి, విటమిన్ డి వంటి పోషకాలు ఉండటంతో శరీరానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎముకలు బలంగా ఉండేందుకు కాల్షియం ముఖ్యమని పేర్కొంటున్నారు. పిల్లల ఎదుగుదలకు కూడా పాలు ఉపకరిస్తాయని సూచిస్తున్నారు. ఆరోగ్య ప్రయోజనాలు పాలు శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతాయని వైద్యులు చెబుతున్నారు. నిద్రకు ముందు గోరువెచ్చని పాలు తాగితే మనసుకు ప్రశాంతత కలుగుతుందని కొందరు నిపుణులు పేర్కొంటున్నారు. పాలతో తయారయ్యే పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. పరిశుభ్రతతో వినియోగం అవసరం పాలను ఎప్పుడూ బాగా మరిగించి మాత్రమే తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. నిల్వ చేసే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొంటున్నారు. కొందరికి పాలకు అలర్జీ ఉండవచ్చని, అలాంటి వారు వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. సరైన విధంగా తీసుకుంటే ఆవు పాలు ఆరోగ్యానికి ఉపయోగకరమైన పోషకాహారంగా నిలుస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



## చెక్క కుర్చీలు బలమైనవి, సహజమైనవి

మన గళం డెస్క్ : పాతకాలం నుంచి వినియోగంలో ఉన్న ఫర్నిచర చెక్క కుర్చీలు పాతకాలం నుంచి ఇళ్లలో విస్తృతంగా వినియోగిస్తున్న ఫర్నిచర్‌గా గుర్తింపు పొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా చెక్కతో తయారు చేసిన కుర్చీలు సాధారణంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు. బలంగా ఉండటంతో పాటు దీర్ఘకాలం ఉపయోగించుకునే సామర్థ్యం ఉండటం దీని ప్రత్యేకతగా చెబుతున్నారు. సహజ పదార్థంతో తయారీ చెక్క కుర్చీలు పూర్తిగా సహజ పదార్థంతో తయారవుతాయని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల చేతిపనితో తయారయ్యే ఈ కుర్చీలు అందంగా ఉండటంతో పాటు మన్నికగా కూడా ఉంటాయని పేర్కొంటున్నారు. వివిధ రకాల చెక్కతో తయారైన కుర్చీలు మార్కెట్‌లో లభిస్తున్నాయని చెబుతున్నారు. ఇంటి అలంకరణలో భాగం చెక్క కుర్చీలు కేవలం కూర్చోవడానికి మాత్రమే కాకుండా ఇంటి అలంకరణలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో తయారైన కుర్చీలు ఇంటికి ప్రత్యేక అందాన్ని తీసుకువస్తాయని పేర్కొంటున్నారు. పర్యావరణానికి అనుకూలం చెక్కతో తయారైన ఫర్నిచర్ పర్యావరణానికి అనుకూలమైనదిగా భావించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ ఫర్నిచర్‌తో పోలిస్తే చెక్క ఫర్నిచర్ ఎక్కువ కాలం నిలుస్తుందని పేర్కొంటున్నారు. సరైన సంరక్షణతో చెక్క కుర్చీలు చాలా సంవత్సరాలు ఉపయోగించుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు



### అల్లం రబ్బా ఆరోగ్యానికి మేలు చేసే

# పాతకాలపు తినుబండారం



మన గళం, ఆరోగ్యం : పాతకాలపు సాంప్రదాయ వంటకం అల్లం రబ్బా తెలుగు ప్రాంతాల్లో పాతకాలం నుంచి తయారు చేసే ప్రత్యేకమైన తినుబండారంగా పెద్దలు చెబుతున్నారు. అల్లం, బెల్లం ప్రధాన పదార్థాలుగా ఉపయోగించి తయారుచేసే ఈ వంటకం గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కనిపిస్తుందని పేర్కొంటున్నారు. చిన్న చిన్న ముద్దలుగా చేసి తినే ఈ వంటకం రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా అందిస్తుందని చెబుతున్నారు. జీర్ణక్రియకు సహాయపడే పదార్థం అల్లం సహజ ఔషధ గుణాలు కలిగి ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. భోజనం చేసిన తర్వాత కొద్దిగా అల్లం రబ్బా తింటే కడుపు ఉబ్బరం తగ్గుతుందని పెద్దలు చెబుతున్నారు. బెల్లం కలిపి తయారుచేయడం వల్ల శరీరానికి తగిన శక్తి కూడా అందుతుందని పేర్కొంటున్నారు. జలుబు, దగ్గుకు ఉపశమనం అల్లం వేడి గుణం కలిగి ఉండటంతో చలి కాలంలో లేదా జలుబు వచ్చినప్పుడు ఇది ఉపశమనంగా పనిచేస్తుందని పెద్దలు చెబుతున్నారు. గొంతు సమస్యలు తగ్గించడంలో కూడా కొంతవరకు సహాయపడుతుందని పేర్కొంటున్నారు. పరిమితంగా తీసుకోవడం మంచిది అల్లం రబ్బా ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ అధికంగా తినడం అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కడుపు సమస్యలు ఉన్నవారు పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. సరైన విధంగా తయారుచేసి తీసుకుంటే అల్లం రబ్బా ఆరోగ్యానికి ఉపయోగపడే పాతకాలపు తినుబండారంగా కొనసాగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పెరుగు, రాగి జావ శరీరానికి చల్లదనం, పోషకాహారం

మన గళం, ఆరోగ్యం : వేసవిలో శరీరానికి అవసరమైన ఆహార ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారం తీసుకోవడం అవసరమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పెరుగు, రాగి జావ వంటి సంప్రదాయ ఆహారాలు శరీరానికి చల్లదనం ఇవ్వడంతో పాటు పోషకాలను అందిస్తాయని పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ ఆహారాలను ఎక్కువగా తీసుకుంటారని చెబుతున్నారు. పెరుగు వల్ల కలిగే ప్రయోజనాలు పెరుగు శరీరానికి చల్లదనం ఇవ్వడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే మంచివైన సూక్ష్మజీవులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని పేర్కొంటున్నారు. ఎండాకాలంలో పెరుగు అన్నం, మజ్జిగ రూపంలో తీసుకోవడం దాహాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందని సూచిస్తున్నారు. రాగి జావ పోషక విలువలు రాగి జావ పాతకాలం నుంచి ఆరోగ్యకరమైన ఆహారంగా గుర్తింపు పొందింది. రాగిలో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు ఉండటంతో శరీరానికి శక్తిని అందిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేసవిలో రాగి జావ తాగడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుందని పేర్కొంటున్నారు.

మంగళవారం
10 - 03 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# "జన నాయగన్" సెన్సార్ మళ్లీ వాయిదా

మన గళం : తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ నటిస్తున్న భారీ చిత్రం "జన నాయగన్" పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, మమితా బైజు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముఖ్యంగా ఇది విజయ్ కెరీర్‌లో చివరి సినిమా అని ప్రకటించిన తర్వాత ఈ చిత్రంపై మరింత ఆసక్తి పెరిగింది. తమిళంలో "జన నాయగన్"గా వస్తున్న ఈ చిత్రాన్ని తెలుగులో "జన నాయకుడు" పేరుతో విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. అయితే అనేక అడ్డంకులు వలన ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. అసలు ఈ సినిమా ఈ ఏడాది జనవరిలోనే విడుదల కావాల్సి ఉంది. కానీ కొన్ని సెన్సార్ సమస్యల కారణంగా విడుదల వాయిదా పడింది. అభిమానులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఎదురుచూస్తుండగా ఇప్పుడు మరోసారి ఈ సినిమాకు అడ్డంకి ఏర్పడినట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా రివ్యూ కమిటీకి సంబంధించిన సెన్సార్ యూనిట్‌లో ఒక సభ్యుడి ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో సెన్సార్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. దీంతో మరోసారి ఈ సినిమా సెన్సార్ వాయిదా పడినట్టు సమాచారం. ఇలా విజయ్ చివరి సినిమాగా వస్తున్న "జన నాయగన్"కు వరుస అడ్డంకులు ఎదురవడం అభిమానుల్లో నిరాశ కలిగిస్తోంది. ఇప్పటికే విడుదల వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు సెన్సార్ పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకు వస్తుందో అన్న ఆసక్తి ఇప్పుడు సినీ వర్గాల్లో నెలకొంది. మరోవైపు ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజ్ చేసిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. భారీ నిర్మాణ




విలువలతో ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి. విజయ్ కెరీర్‌లో చివరి సినిమాగా తెరకెక్కుతున్నందున "జన నాయగన్"పై అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. మరి వరుస అడ్డంకులను దాటుకుని ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందో చూడాలి.

# వరలక్ష్మి సంచలన వ్యాఖ్యలు



మన గళం : తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన నటి వరలక్ష్మి శరత్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన 'సరస్వతి' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే లైంగిక దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని వరలక్ష్మి పేర్కొన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని అసలు వదిలిపెట్టకూడదని, వారికి సాధారణంగా విధించే శిక్షలు సరిపోవని ఆమె అన్నారు. చిన్నారులను హింసించే వ్యక్తులకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలని, సమాజంలో అలాంటి నేరాలు చేయాలనే ఆలోచనకే భయపడే పరిస్థితి రావాలని ఆమె వ్యాఖ్యానించారు. తాను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ వంటి నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠినమైన చట్టాలు తీసుకొస్తానని వరలక్ష్మి అన్నారు. అలాంటి చట్టాలు అమల్లో ఉంటే నేరాలు చేసే ముందు వారు వందసార్లు ఆలోచిస్తారని పేర్కొన్నారు. సమాజంలో నేరాలపై భయం పెరగడం కూడా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. అదే సమయంలో చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా చెప్పేలా వారికి ధైర్యం, నమ్మకం కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన 'సరస్వతి' సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఈ చిత్రంతో ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.

# యూఎస్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' హవా..





మన గళం : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' ఇప్పటికే భారీ అంచనాలు సృష్టిస్తోంది. విడుదలకు ముందే ఈ సినిమా పలు రికార్డులను సృష్టించేలా దూసుకెళ్తోంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ సినిమాకు మంచి స్పందన లభిస్తోంది. అమెరికాలోని నార్త్ అమెరికా ప్రాంతంలో 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రీమియర్ షోల బుకింగ్స్ ప్రారంభం కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున టికెట్లు బుక్ చేస్తున్నారు. బుకింగ్స్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే ఈ సినిమా 50 వేల డాలర్లకు పైగా గ్రాస్ వసూలు చేయడం విశేషం. దీంతో విదేశాల్లో కూడా ఈ సినిమాపై భారీ క్రేజ్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌కు ఓవర్సీస్‌లో ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ కారణంగా రాబోయే రోజుల్లో బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా సినిమా కంటెంట్ బలంగా ఉంటే నార్త్ అమెరికా మార్కెట్‌లో భారీ వసూళ్లు సాధించే అవకాశముందని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకులు దేవి శ్రీ ప్రసాద్, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో మంచి బిజినెస్ సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఓజీ' చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న ఈ సినిమాపై సినీ వర్గాల్లో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.


# విజయ్‌రష్మిక జోడీతో మాన్యవర్ వెడ్డింగ్ క్యాంపెయిన్..




మన గళం : రానున్న పెళ్లి సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రముఖ ఎథ్నిక్ వేర్ బ్రాండ్ మాన్యవర్‌మోహె కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన టాలీవుడ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నాతో రూపొందించిన ఈ క్యాంపెయిన్ డిజిటల్ ప్రపంచంలో భారీ స్పందన అందుకుంటోంది. ప్రచార్ కమ్యూనికేషన్ రూపొందించిన ఈ ప్రకటన సోషల్ మీడియా వేదికలపై వైరల్‌గా మారింది. ఆధునిక వివాహ వేడుకల భావోద్వేగాలు, ఆనందాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ఈ ప్రచార కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ క్యాంపెయిన్ ప్రారంభమైన మూడు రోజుల్లోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా కలిసి కనిపించిన ఒక స్టిల్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లోనే 100 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. దాదాపు 8 మిలియన్లకు పైగా ఆర్గానిక్ లైక్స్ నమోదయ్యాయి. ఇతర సోషల్ మీడియా వేదికలను కలిపి చూస్తే ఈ ప్రచార కార్యక్రమం ఇప్పటివరకు 300 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించడంతో పాటు 250 మిలియన్ల మంది యూజర్లను చేరుకుంది. పోస్ట్ ఎంగేజ్‌మెంట్ విషయానికి వస్తే 4 లక్షలకు పైగా షేర్లు, 65 వేలకుపైగా రీపోస్టులు, దాదాపు 29,500కు పైగా కామెంట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సూర్య 'కరుప్పు' సినిమాపై కొత్త వివాదం..

మన గళం : తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం "కరుప్పు" చుట్టూ కొత్త వివాదం చెలరేగింది. దర్శకుడు ఆర్జే బాలాజీ తెరకెక్కిస్తున్న ఈ సినిమా విడుదలకు ముందే కొన్ని వివాదాస్పద వార్తలు బయటకు రావడంతో తమిళ సినీ పరిశ్రమలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్నట్లు సమాచారం.అయితే సినిమా విడుదలకు సంబంధించిన అంశాల్లో ఆలస్యం జరుగుతుండటంతో దర్శకుడు మరియు నిర్మాతల మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమాచారం ప్రకారం దర్శకుడు ఆర్జే బాలాజీ సినిమా నిర్మాతలు, హీరోపై కేసు వేయడానికి సిద్ధమవుతున్నాడని ప్రచారం జరుగుతోంది. సినిమా పూర్తయినా కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల కావాలనే విడుదలను ఆలస్యం చేస్తున్నారని దర్శకుడు అసంతృప్తిగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.అంతేకాకుండా పారితోషకం విషయంలో కూడా మేకర్స్ మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ కారణాల వల్లే దర్శకుడు చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నాడని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై సినిమా నిర్మాతల నుంచి మరో వర్షన్ కూడా వినిపిస్తోంది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని వారు చెబుతున్నట్లు సమాచారం. దర్శకుడు ఆర్జే బాలాజీతో తమకు ఎలాంటి విభేదాలు లేవని, కొందరు కావాలనే ఇలాంటి రూమర్లను సృష్టిస్తున్నారని నిర్మాతలు పేర్కొన్నట్లు తెలుస్తోంది. సినిమా విడుదల విషయంలో త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని కూడా సమాచారం. ప్రస్తుతం విడుదల తేదీపై చర్చలు కొనసాగుతున్నాయని, సరైన సమయం చూసుకుని విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తం మీద "కరుప్పు" సినిమాపై వచ్చిన ఈ వివాద వార్తలు తమిళ సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. నిజంగా దర్శకుడు కేసు వేయనున్నాడా లేక ఇవన్నీ కేవలం రూమర్లేనా అన్న విషయం అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# ఫైనల్లో ఆ నిర్ణయం కివీస్‌కు భారమైందా?



అహ్మదాబాద్, మార్చి 9,మన గళం : నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత జట్టు 96 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి మూడోసారి ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా సొంతగడ్డపై అద్భుత ప్రదర్శనతో వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అయితే ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు తీసుకున్న ఒక వ్యూహాత్మక నిర్ణయం వారి పరాజయానికి కారణమైందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ జట్టు 19 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ప్రారంభానికి ముందే న్యూజిలాండ్ జట్టు తుది జట్టు కూర్పులో తీసుకున్న నిర్ణయం పెద్ద చర్చకు దారితీసింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై అద్భుతంగా బౌలింగ్ చేసి రెండు కీలక వికెట్లు తీసిన ఆఫ్ స్పిన్నర్ కోల్ మెక్‌కాంచీని ఫైనల్ మ్యాచ్‌లో పక్కన పెట్టడం కివీస్ చేసిన ప్రధాన తప్పిదంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. అతడి స్థానంలో అదనపు పేసర్‌ను జట్టులోకి తీసుకున్నారు. భారత జట్టులో ఎక్కువగా ఎడమచేతి బ్యాటర్లు ఉన్నప్పటికీ స్పెషలిస్ట్ ఆఫ్ స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగడం ఆశ్చర్యకరమని పలువురు అభిప్రాయపడ్డారు. మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ఈ విషయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఈ పరిస్థితిని భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ పూర్తిగా తనకు అనుకూలంగా మార్చుకున్నాడు. సాధారణంగా ఆఫ్ స్పిన్‌కు కొంత ఇబ్బంది పడే అభిషేక్, ఫైనల్ మ్యాచ్‌లో కివీస్ పేసర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 18 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 52 పరుగులు చేసి నాకౌట్ మ్యాచ్‌లలో అత్యంత వేగంగా అర్ధశతకం నమోదు చేశాడు. అతడికి తోడుగా సంజు శాంసన్ 89 పరుగులు, ఇషాన్ కిషన్ 54 పరుగులు చేసి భారత జట్టుకు భారీ స్కోరు అందించారు. దీంతో పవర్‌ప్లేలోనే భారత్ 92 పరుగులు చేసి, 7.2 ఓవర్లలో 100 పరుగులు దాటింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు భారత బౌలర్లను ఎదుర్కోలేకపోయింది. జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు తీసి కీలక పాత్ర పోషించగా, అక్షర్ పటేల్ మూడు వికెట్లు పడగొట్టాడు. దీంతో కివీస్ జట్టు 159 పరుగులకే పరిమితమైంది. ఈ ఫైనల్ మ్యాచ్ మరోసారి క్రికెట్‌లో చిన్న వ్యూహాత్మక తప్పిదం కూడా ఎంతటి ప్రభావం చూపుతుందో స్పష్టంగా చూపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# కప్ గెలిచాక ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ భావోద్వేగం



అహ్మదాబాద్, మార్చి 9 ,మన గళం : నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై ఘన విజయం సాధించి టీమిండియా టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్‌ను గెలుచుకున్న నేపథ్యంలో భారత యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ భావోద్వేగానికి గురయ్యారు. ఈ చారిత్రాత్మక విజయానంతరం వారిద్దరూ తమ అనుభూతులను పంచుకున్న వీడియోను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) విడుదల చేసింది. ఈ సందర్భంగా ఇషాన్ కిషన్ మాట్లాడుతూ ఆతిథ్య దేశం టీ20 ప్రపంచకప్ గెలవడం ఇదే తొలిసారి అని గుర్తు చేశాడు. టోర్నీ మొత్తం జట్టు సభ్యులు ఒకరికొకరు అండగా నిలబడి ఆడినందువల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ తీవ్ర నిరాశకు గురై కన్నీళ్లు పెట్టుకున్నామని, అయితే ఇప్పుడు ఆ బాధను ఈ విజయంతో మర్చిపోయామని తెలిపాడు. సపోర్ట్ స్టాఫ్, జట్టు సభ్యులందరి కృషితోనే ఈ ట్రోఫీని గెలుచుకున్నామని ఇషాన్ ఆనందం వ్యక్తం చేశాడు. అభిషేక్ శర్మ మాట్లాడుతూ ఈ టోర్నీలో ఒక దశలో తాను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడ్డానని, అయితే ఆ సమయంలో జట్టు తనకు పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పాడు. కోచ్‌లు, సహచర ఆటగాళ్లు ఎప్పుడూ తనకు ధైర్యం చెప్పారని, ఎలాంటి పరిస్థితుల్లోనూ తనను ఒంటరిగా వదిలేయలేదని తెలిపాడు. ప్రపంచకప్ గెలవడం తన కెరీర్‌లో అత్యుత్తమ క్షణమని అభిషేక్ భావోద్వేగంతో చెప్పాడు.

పరుగులు రాకపోయినా అభిషేక్ చాలా పాజిటివ్‌గా ఉండేవాడని, ఇతర ఆటగాళ్లకు కూడా సహాయం చేసేవాడని ఇషాన్ కిషన్ ప్రశంసించాడు. గత ప్రపంచకప్ మ్యాచ్‌లను ఇంట్లో కూర్చుని చూసిన తాను, ఇప్పుడు స్వయంగా ఆడి ప్రపంచకప్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా అనిపిస్తోందని అభిషేక్ శర్మ పేర్కొన్నాడు. టీమిండియా ఈ విజయంతో అభిమానులలో ఆనందాన్ని నింపింది.

# టీమిండియా విజయంపై షోయబ్ అక్తర్ వింత వ్యాఖ్యలు



అహ్మదాబాద్, మార్చి 9, మన గళం :ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి భారత జట్టు మూడోసారి విశ్వవిజేతగా నిలవడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే ఈ విజయంపై పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం భారత బౌలర్లు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ జట్టును 159 పరుగులకే కట్టడి చేశారు. జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ బౌలింగ్ దాటికి కివీస్ బ్యాటర్లు నిలువలేకపోయారు. ఈ విజయంతో భారత జట్టు వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించింది.

ఈ మ్యాచ్ గురించి ఒక క్రీడా కార్యక్రమంలో మాట్లాడిన షోయబ్ అక్తర్ భారత్‌ను వ్యంగ్యంగా విమర్శించాడు. ఒక ధనిక కుర్రాడు తన వీధిలోని పేద పిల్లలతో క్రికెట్ ఆడి వారిని ఓడించి తానే గొప్పగా గెలిచానని చెప్పుకున్నట్లే ఇప్పుడు భారత్ ఇతర జట్లతో ఆడుతోందని వ్యాఖ్యానించాడు. కొన్ని జట్లను మాత్రమే ముందుకు తీసుకుని మిగతా జట్లను పక్కన పెట్టడం వల్ల క్రికెట్‌కు నష్టం జరుగుతోందని కూడా అతను పేర్కొన్నాడు. ఫైనల్‌కు ముందు కూడా న్యూజిలాండ్ గెలిస్తే క్రికెట్‌కు మేలు జరుగుతుందని అక్తర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.

అయితే మరోవైపు భారత క్రికెట్ వ్యవస్థను అక్తర్ ప్రశంసించాడు. దేశవాళీ క్రికెట్ బలం వల్లే భారత జట్టుకు మంచి ఆటగాళ్లు వస్తున్నారని చెప్పాడు. ముఖ్యంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పాత్రను కొనియాడుతూ కష్టకాలంలో ఆటగాళ్లకు అండగా నిలిచే కోచ్ ఉండటం జట్టుకు పెద్ద బలమని అన్నాడు. సంజు శాంసన్ వంటి యువ ఆటగాళ్లు అద్భుతంగా రాణించడానికి కూడా జట్టు యాజమాన్యం మద్దతే కారణమని తెలిపాడు.

ఇదే సమయంలో పాకిస్థాన్ మాజీ బౌలర్ మహ్మద్ ఆమిర్ కూడా స్పందిస్తూ న్యూజిలాండ్ బౌలర్లు భారత బ్యాటర్లను కట్టడి చేయడంలో విఫలమయ్యారని వ్యాఖ్యానించాడు. పాక్ మాజీ ఆటగాళ్ల వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భారత అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. టీమిండియా ఆధిపత్యాన్ని తట్టుకోలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. మరోవైపు రాబోయే 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా భారత్ ప్రధాన ఫేవరెట్‌గా నిలుస్తుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పదేళ్లలో 10 ట్రోఫీలే లక్ష్యం.. మహికా వల్లే ఇదంతా!



ముంబై, మార్చి 9, ,మన గళం :టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు ఘన విజయం సాధించిన అనంతరం టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన భవిష్యత్తు లక్ష్యాలను వెల్లడించాడు. ఈ విజయం తనలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే పదేళ్లలో భారత జట్టుకు మరిన్ని ట్రోఫీలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ప్రపంచకప్ గెలుపు తన కెరీర్‌లో కీలక మలుపుగా నిలిచిందని, విమర్శలకు ఇది సరైన సమాధానమని ఆయన పేర్కొన్నాడు.

హార్దిక్ మాట్లాడుతూ రాబోయే దశాబ్ద కాలంలో ఐసీసీ టోర్నీలు మరియు ఐపీఎల్ కలిపి కనీసం పది ట్రోఫీలు గెలవడమే తన లక్ష్యమని చెప్పాడు. జట్టుతో కలిసి మరిన్ని విజయాలు సాధించాలని తనకు గొప్ప తపన ఉందని, ఈ ప్రపంచకప్ విజయం ఆ దిశగా ముందడుగు అని వివరించాడు.

తన వ్యక్తిగత జీవితంపై కూడా హార్దిక్ స్పందించాడు. తన గర్ల్ ఫ్రెండ్ మహికా జీవితంలోకి వచ్చిన తర్వాత తన కెరీర్‌పై మరింత దృష్టి పెట్టాలని ప్రేరణ కలిగిందని తెలిపాడు. విజయాల దిశగా ముందుకు సాగేందుకు ఆమె తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని చెప్పాడు. తన విజయాల్లో జట్టు సభ్యులతో పాటు ఫిజియో, న్యూట్రిషనిస్ట్, ట్రైనర్లు, చెఫ్ వంటి సహాయక సిబ్బంది పాత్ర కూడా ఎంతో ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

ఇక జట్టులోని యువ ఆటగాళ్లు సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌ల గురించి కూడా హార్దిక్ ప్రశంసలు కురిపించాడు. వారు కష్టపడి మ్యాచ్ విన్నర్లుగా ఎదగడం చాలా ఆనందంగా ఉందని, వారి ప్రతిభ భారత జట్టుకు పెద్ద బలమని అన్నాడు. యువ ఆటగాళ్ల ప్రదర్శనతో టీమిండియా భవిష్యత్తు మరింత బలంగా ఉందని హార్దిక్ పాండ్యా అభిప్రాయపడ్డాడు.

# ట్రెండింగ్‌లో భారత కెప్టెన్ పాత ఫొటోలు..





ముంబై, మార్చి 9, ,మన గళం :టీమిండియాను టీ20 ప్రపంచకప్ విజేతగా నిలబెట్టి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాడు. భారత జట్టుకు మూడో టీ20 ప్రపంచకప్ అందించి ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ వంటి విజయవంతమైన కెప్టెన్ల సరసన నిలిచిన సూర్యపై మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే సమయంలో దాదాపు పదమూడు సంవత్సరాల క్రితం తీసిన సూర్యకుమార్ యాదవ్ పాత ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీ20 క్రికెట్‌లో తనదైన శైలితో జట్టులో స్థానం సంపాదించుకున్న సూర్యకుమార్ యాదవ్ రెండు సంవత్సరాల క్రితం రోహిత్ శర్మ తరువాత టీమిండియా కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుంచి భారత జట్టును విజయవంతంగా నడిపిస్తూ వరుసగా ద్వైపాక్షిక సిరీస్‌లను గెలిపించాడు. తాజాగా ప్రపంచకప్ గెలవడంతో అతడి కెరీర్‌లో ఇది మరొక గొప్ప విజయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో అతడి పాత ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా పంచుకుంటున్నారు అభిమానులు.

వైరల్ అవుతున్న ఫొటోలలో ఒకటి తన స్నేహితుడి పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం సమయంలో తీసినదని సూర్యకుమార్ తెలిపాడు. ఆ ఫొటో చూసిన వెంటనే 2010 కాలం గుర్తుకు వచ్చిందని చెప్పాడు. మరో ఫొటోలో 'అహ్మదాబాద్ పిలుస్తోంది' అనే క్యాప్షన్ పెట్టినట్లు తెలిపాడు. ఆ సమయంలో పెట్టిన ఆ మాట నిజమవ్వడానికి దాదాపు 15 సంవత్సరాలు పట్టిందని సూర్యకుమార్ పేర్కొన్నాడు. ఈ ప్రయాణం చాలా ప్రత్యేకమని, ఇంత దూరం రావడానికి ఎంతో కష్టం చేశానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. తన పాత ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండటం చూసి తన సోషల్ మీడియా బృందం కూడా వాటిని వాట్సాప్ ద్వారా పంపిందని చెప్పాడు. తన క్రికెట్ ప్రయాణం ఎంతో అద్భుతంగా సాగిందని, ఈ విజయాన్ని అభిమానులతో పంచుకోవడం ఆనందంగా ఉందని సూర్యకుమార్ పేర్కొన్నాడు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.